# మరోసారి గులాబీ జెండా ఎగరాలి


బీఆర్ఎస్‌లో చేరిన ఖమ్మంపాడు బీజేపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే బండ్ల

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోకి ఖమ్మంపాడు ఉపసర్పంచ్

ధరూరు, నవంబర్ 20 : మనమంతా బీఆర్ఎస్‌లో ఉండి, కేసీఆర్ సంక్షేమ పథకాలతో భరోసాగ జీవిద్దామని గద్వాల సిట్టింగ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ఖమ్మంపాడు ఉపసర్పంచ్ సరళమ్మ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ పార్టీలో చేరారు. వీరికి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను కంటికి రెప్పలా చూసుకునే పార్టీ ఏదైన వుందంటే అది బీఆర్ఎస్సేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్ రాములు, ఎంపీటీసీ రాఘువేందర్‌రెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ధరూర్‌లో ఊపందుకున్న ప్రచారం

గద్వాల అభివృద్ధికి మరోసారి కృష్ణమోహన్‌రెడ్డిని మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో బీఆర్ఎస్ నాయకులు ప్రచార వేగం పెంచారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ, వీధి, వ్యాపారా కేంద్రాలు తిరుగుతూ ప్రగతిపై చర్చిస్తూ మరో సారి కానుగుర్తుకే ఓటు వేద్దామని తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలోని కృష్ణన్న చేసిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటు అడుగుతామని తెలిపారు. అదే కాంగ్రెస్ నాయకులైతే మొదట మన ప్రభుత్వాన్ని విమర్శిస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### మల్దకల్‌లో..

మల్దకల్, నవంబర్ 20 : మండలంలోని 25 గ్రామ పంచాయతీలో ఎన్నికలు సమీస్తున్న బీఆర్ ఎఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం ఊపుందుకుంది. సోమవారం మండల కేంద్రంతో పాటు నేతువానిపల్లి, ఎద్దులగూడెం, అమరవాయి, సద్దలోనిపల్లి, కుర్తిరావులచెర్వు తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో మునిగిపోయారు. మండల కేంద్రంలో సింగిల్‌విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సర్పంచ్ యాకోబు ఆధ్వర్యంలో నేతువానిపల్లి, ఎద్దుగూడెంలో సీనియర్ నాయకుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, అమరవాయిలో ఎంపీటీసీ పెద్దగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో తూంక్రిష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నరేందర్, ఎస్ ఎంసీ చైర్మన్ తిమ్మప్ప పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్,ఎమ్మెల్యే తనయుడు ప్రచారం

గద్వాల, నవంబర్ 20 : గద్వాల మున్సిపాల్టీ అభివృద్ధి చెందాలంటే మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని అందు కోసం ఎమ్మెల్యేగా మరో సారి కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేత్‌రెడ్డితో కలిసి 27,28 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించడంతో పాటు ఈ ఐదేండ్లలో మున్సిపాల్టీలో జరిగిన అభివృద్ధిని చేసి వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరి ప్రచారానికి ప్రజల నుంచి స్పందన లభిస్తుండడంతో కార్యకర్తలు నేతలు హుషారుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వీరి వెంట వైస్ చైర్మన్ బాబర్,కౌన్సిలర్లు మురళి పాల్గొన్నారు.


ధరూర్‌లో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్


గద్వాలలో ప్రచారంలో మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యే తనయుడు


అమరవాయిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

## జాతీయస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థి


కీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఇటిక్యాల, నవంబర్ 20 : రాష్ట్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా మహమ్మదాబాద్‌లో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర గురకుల పాఠశాల విద్యార్థి హెచ్ విష్ణువర్ధన్ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. సెపక్‌తక్రా క్రీడా అండర్–14 విభాగంలో ప్రతిభ కనబర్చాడన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు రంగస్వామి, ఉదయ్‌కిరణ్, కార్తీక్ నిఖిల్, వీరభద్ర, ఐజ విద్యార్థులు సిద్దార్థ్, ప్రశాంత్, రాజశేఖర్, అశోక్‌లు రాష్ట్రస్థాయి ద్వితీయ,తృతీయ, బహుమతులను సాధించారన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌గౌడ్‌ను జిల్లా సమన్వయఅధికారి రఘు, ఫ్లారెన్స్‌రాణి తదితరులు అభినందించారు.

## అక్రమ మద్యం పట్టివేత

గద్వాల అర్బన్, నవంబర్ 20 : అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆబ్కారీశాఖ సర్కిల్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. ఆదివారం అర్థరాత్రి సమయంలో ఎస్సై గోవర్ధన్ బృందంతో అయిజ పట్టణంతో పాటు ఆయా గ్రామీణ ప్రాంతాల్లో రూట్‌వాచ్ నిర్వహించారు. ఈ క్రమంలో గట్టు మండలంంలోని లింగాపురం గ్రామానికి చెందిన వీరేశ్‌గౌడ్, అయిజ మండలంలోని పులికల్‌కు చెందిన ఎంకన్న, అయిజ ప్రాంతానికి చెందిన రవీందర్ వేరు వేరుగా మద్యం సరఫరా చేస్తు అబ్కారీ శాఖ పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి దాదాపు 26 లీటర్ల పైగా మద్యం పట్టుకొని సీజ్ చేసి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం మద్యం విలువ రూ.30వేలుపైగా ఉంటుందని అంచనావేశారు. వీరి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ అయిన జోగులాంబగద్వాల జిల్లా, గద్వాల సిటి ట్యాంకు కాలని, ఇం.నెం.6-6-61/C కాపుకస్తులు - చాకలి రామక్రిష్ణ తండ్రి చాకలి జయన్న గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖాల ఆస్తిని దస్తావేజు 17105/2021 యొక్క ఆస్తి అనుభవించు మా క్లయింటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ ద్వారా పొందినది. కావలి సోమేశ్వరి భర్త కె. నర్సిహులంలు ఈ లింకు 304/2021 నుండి నా క్లయింట్ పొందారు. సదరు ఈ కావాలి సోమేశ్వరి భర్త కె.నర్సింహులు వీరు లింకు దస్తావేజు అయినటువంటి 4066/2006 ద్వారా కె.గోవిందు తండ్రి తాయప్ప ద్వారా పొందారు. ఇందులో 4066/2006 డాక్యుమెంట్ ఒరిజినల్ దస్తావేజు నా క్లయింట్ మోటరు సైకిల్ మీద వెళ్తు కొత్త బస్టాండ్ సమీపంలో పడిపోయినట్లు గుర్తించి అక్కడ వెతికిన ప్రయత్నం ఫలించక పోవడంతో, నా క్లయింట్ పేపరు ప్రకటన ఇవ్వదలచి మా ఆఫీసునందు సంప్రదించారు. ఎవరికైనా నా క్లయింట్ ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.4066/2006 డాక్యుమెంట్ ఎవరికైన దొరికినచో నా ఆఫీసు నందు ఇవ్వగలరు. ఎవరికైన ఏవైన అభ్యంతరాలు ఉన్నచో నన్ను 7 రోజులలోపు సంప్రదించ గలరు.

**ఆస్థి షెడ్యూల్ :** గద్వాల మం॥, గద్వాల శివారు ఉన్న ఆస్థి దస్తావేజు నెం.4066/2006. ప్లాట్ నెం.23/A, సర్వే నెం. 1086, BC 1087, విస్తీర్ణం : 20 x 60, 133.33 చ॥గ॥, 111.4 చ॥మీ॥ చెక్కుబంది : తూర్పు: 40 ఫీట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం.20, ఉత్తరం : ప్లాట్ నెం.24, దక్షిణం : 23/B ఈ డాక్యుమెంట్ ఒరిజినల్ లింకు దస్తావేజు ఎవరికైన దొరికినచో ఈ క్రింది అడ్రస్సులో ఇవ్వగలరు.

**జి.యం. రవిప్రకాశ్,** న్యాయవాది
ఇం.నెం.1-4-33/L2, రాధకృష్ణ కాలనీ, గద్వాల టౌన్-509125, జోగులాంబ గద్వాల జిల్లా. సెల్: 9966182979


# రెండ్రోజుల్లో ఖర్చుల లెక్క చూపాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్ ఝూ

అలంపూర్, నవంబర్ 20 : ఎన్నికల బరిలో ఉన్న ఆయా పార్టీల అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన బ్యాంకు క్యాష్, క్రెడిట్ రికార్డులు రెండురోజుల్లో నమోదు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల పరిశీలకుడు సమీర్‌కుమార్ ఝూ ఆదేశించారు. సోమవారం అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డు సమావేశహాలులో ఎన్నికల పోటీలో ఉండే అభ్యర్థుల ప్రతినిధులతో తొలి పరిశీలనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎన్నికల పోటీలో నిలబడ్డ 13 మంది అభ్యర్థుల ఖర్చులకు సం బంధించి రిజిస్టర్లను ఆయన తనిఖీ చేశారు. అన్ని పా ర్టీల ప్రతినిధుల అభ్యర్థుల రికార్డులను పరిశీలించి, రిజిస్టర్లలో అన్ని ఖర్చులు తప్పనిసరి చూపాలని తెలిపారు. సభలు, సమావేశాలు,ప్రచారానికి సంబంధించిన క్యాంపెయిన్, కండువాల జెండాలు, ప్రచురణ కరపత్రాలు, కుర్చీలు. పూల దండలు, టీ, కాఫీ, బిస్కెట్, వంటి లెక్కలు వారిని అడిగి తెలుసుకున్నారు. నగదు కు సంబంధించిన లెక్కలు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, డిపాజిట్‌లు, విత్‌డ్రాలు, మరో రిజిస్టర్ ఉండాలన్నారు. అనంతరం స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. సమావేశంలో అలంపూర్ రిటర్నింగ్ అధికారిణి చంద్రకళ, జిల్లా ఉద్యానవన అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్‌కుమార్ ఝూ

### అభ్యర్థుల వివరాలు తెలపాలి

గద్వాల, నవంబర్ 20 : ఎన్నికల్లో పోటీలో నిలబడిన అభ్యర్థులు వారి ఖర్చులకు సంబంధించి రెండురోజుల్లో అందజేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల వ్యయ పరిశీలకుడు సమీర్‌కుమార్‌ఝూ ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ హా ల్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల వ్యయపరిశీలకుడు తొలి పరిశీలన సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల అ సెంబ్లీ నియోజకవర్గ బరిలో నిలబడ్డ అభ్యర్థులు ఎన్నికల ఖర్చులకు సంబంధించిన రిజిష్టర్లను పరిశీలించారు.

### మాక్‌పోలింగ్‌పై అవగాహన ఉండాలి

ఈ నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో పీవో,ఏపీవోలు పోలింగ్ రోజు ఈవీఎంల ద్వారా మాక్ పోలింగ్ నిర్వాహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల పరిశీలకులు వసంత్‌కుమార్ కోరారు.సోమవారం ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న రెండవ విడత శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు.పీవో,ఏపీవోలు ఈవీఎంలు,వీవీప్యాట్,పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం అంతరాష్ట్ర సరిహద్దు నందు ఉన్న నందిన్నే చెక్ పోస్ట్ నిఘా కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు,ఏడీ మైన్స్ విజయరామ రాజు తదితరులు ఉన్నారు.


**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794